తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
2 ఫిబ్రవరి 2026
Follow :



# ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ
# ఓర్వలేకనే నిందలు

**కేసీఆర్‌పై కుట్ర కేసులు.. బీఆర్ఎస్ నిరసన ర్యాలీలు**

- రాజకీయ కక్ష సాధింపు చర్యలు: మర్పల్లి మండల అధ్యక్షుడు
- పీర్జాదిగూడలో నల్ల కండువాలతో రాస్తారోకో







తాండూరు/బోడుప్పల్, ఫిబ్రవరి 1: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్)కు ప్రజల్లో ఆదరణ పెరుగుతుండటం ఓర్వలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్షతో కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ నేతలు తీవ్రంగా ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు ముసుగులో సిట్ నోటీసులు జారీ చేయడం రాజకీయ వేధింపులకు నిదర్శనమని విమర్శించారు. మర్పల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన ర్యాలీ, రోడ్డు పై బైట నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థ పాలనను దాచిపెట్టేందుకు, ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్‌ను టార్గెట్ చేసి రాజకీయ నాటకాలు ఆడుతోందని ఆరోపించారు.

పదేళ్ల కేసీఆర్ పాలనలో తెలంగాణ వ్యవసాయం, సాగునీరు, విద్యుత్, పరిశ్రమలు, సంక్షేమం, మౌలిక సదుపాయాల రంగాల్లో దేశానికే మార్గదర్శిగా నిలిచిందని గుర్తుచేశారు. రైతుబంధు, రైతు బీమా, దళితబంధు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలతో కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన మహానేతపై నిరాధార కేసులు బనాయించి ఇబ్బంది పెట్టే ప్రయత్నం దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు మధుకర్, మాజీ వైస్ ఎంపీపీ అంజయ్య గౌడ్, యాదయ్య, నాయకులు గఫ్ఫార్, రమేష్, మిత్ర, శంకర్ రెడ్డి, సుధాకర్, రవి, వికాస్, రహీం, రింకు, దీపక్, వెంకట్ రెడ్డి, నరేందర్ రెడ్డి, చాన్ పాషా, పిర్యా, నాయక్, నవీన్, నర్సిములు, అల్లిమ్, దానియేల్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పీర్జాదిగూడలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి నేతృత్వంలో శ్రేణులు నల్ల కండువాలు ధరించి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు.

కేసీఆర్ నాయకత్వంలో 14 సంవత్సరాల ఉద్యమంతో ప్రత్యేక తెలంగాణ సాధించి, పదేళ్లు సుభిక్షంగా పాలించారని గుర్తుచేశారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో దిగజారుతోందని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక అయిన కేసీఆర్‌పై లేనిపోని ఆరోపణలు మోపి సిట్ నోటీసులు ఇవ్వడం ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షులు ప్రభు, ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, వరికల శ్రీనివాస్, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, శ్యామల శ్రీనివాస్, ప్రవీణ్ రెడ్డి, సతీష్ గౌడ్, తిరుపతి రెడ్డి, విజయ్, రమేష్, మధు, శ్రీను, పాశం నరేందర్ రెడ్డి, రామకృష్ణ, శంకర్ చారి తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలి

**మోమిన్ పేట ఫిబ్రవరి 1 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కి కాంగ్రెస్ కక్షపూరిత రాజకీయాలపై మోమిన్ పేట్ మండలం బిఆర్.ఎస్ పార్టీ నాయకులు నిరసన తెలిపారు ఆదివారం వికారాబాద్ నియోజకవర్గం మోమిన్ పేట్ మండల కేంద్రలో బిఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ మాజీ మంత్రి వర్యులు కేటీఆర్ ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు మండలం అధ్యక్షులు వెంకట్ ఆధ్వర్యంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు హరదారి పైన బైటయించి రేవంత్ రెడ్డి పాలనపై తిరుగుబావుటా ఎగురవేశారు. ఉద్యమనేత కేసీఆర్ కి కక్షపూరితంగా 'సిట్' నోటీసులు జారీ చేయడంపై మోమిన్ పేట్ మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేవలం రాజకీయ ప్రతీకారంతోనే ఈ నోటీసులు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ప్రజాస్వామ్యబద్ధంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. కేసీఆర్ జోలికొస్తే తెలంగాణ ఊరుకోదని ఈ నిరసనల ద్వారా స్పష్టం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దబ్బని వెంకట్ టేకులపల్లి సర్పంచ్ విష్ణు వర్ధన్ రెడ్డి ఎన్కతల సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్ మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి వడ్ల చంద్రయ్య అరిగే ప్రభాకర్ మైనార్టీ విభాగం అధ్యక్షులు మహబూబ్ అలీ రైతుబంధు మాజీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ యువజన విభాగం నాయకుడు అబ్దుల్ జుబేర్ మంగలి రాజు కుమ్మరిగూడెం కృష్ణ సందీప్ సహేందర్ మరియు బిఆర్ ఎస్ సీనియర్ నాయకులు యువ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు సిట్ నోటీసులపై భగ్గుమన్న బీఆర్ఎస్

- సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన నేతలు
- కెసిఆర్ ను టచ్ చేస్తే రాష్ట్రం అగ్నిగుండమే-రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



# తీరని లోటు.. యువనేత పటేల్ ప్రవీణ్‌కు ప్రజల నీరాజనం

- భౌతికకాయానికి తండోపతండాలుగా అభిమానులు
- కన్నీటి ఓదార్పుతో జనసంద్రం
- వత్తిడులకు లోనైన ప్రవీణ్.. ఆత్మహత్యే మార్గమన్న రోహిత్‌రెడ్డి







**తాండూరు, ఫిబ్రవరి 1 (జనంసాక్షి):** తాండూరు పట్టణానికి చెందిన యువనేత, బీఆర్ఎస్ క్రియాశీలక నేత పటేల్ ప్రవీణ్ భౌతికకాయాన్ని చివరిసారి కనులారా వీక్షించేందుకు అభిమానులు, మిత్రులు, గ్రామస్తులు, పట్టణవాసులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఆదివారం చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన ప్రవీణ్ భౌతికకాయాన్ని హైదరాబాద్ నుంచి తాండూరు ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తీసుకొచ్చారు. కడసారి చూపు చూసేందుకు ఆసుపత్రి ప్రాంగణం జనసంద్రంగా మారింది. తట్టుకోలేని ఆవేదనతో అభిమానులు కన్నీటి పర్యంతమయ్యారు. కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. భద్రేశ్వర చౌక్‌లో ప్రవీణ్ భారీ చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నేతలతో కలిసి ఆసుపత్రికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ధైర్యంగా ఉండాలని, అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. పోస్టుమార్టం అనంతరం శవయాత్రతో ప్రవీణ్ స్వగ్రామం ఇందూర్‌కు తరలించారు. సోమవారం సొంత పొలంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ప్రవీణ్ మరణం తీరని లోటని మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు యువతకు ఆదర్శప్రాయుడు, వీరశైవ యువదళ్ నాయకుడు, బీఆర్ఎస్ క్రియాశీలక నేత అయిన ప్రవీణ్ మరణం పార్టీకి, తాండూరు-పెద్దేముల్ మండలాలకు భారీ నష్టమని ఆవేదన వ్యక్తం చేశారు.

అప్పులు ఇచ్చిన వ్యక్తుల నుంచి తీవ్ర వత్తిడి, ఒక కోర్టు కేసుకు సంబంధించి రాజకీయ ఒత్తిడి రెండూ కలిసి ప్రవీణ్ మానసికంగా కృంగిపోయాడని కుటుంబ సభ్యులు తెలిపినట్లు రోహిత్ రెడ్డి వెల్లడించారు. కేసు వెనక్కి తీసుకోవాలని కొందరు నేతలు ఫోన్లు, ఇంటికి వచ్చి ఒత్తిడి చేశారని కుటుంబం వివరించిందన్నారు. యువకులు ఎలాంటి వత్తిడికీ లోనుకాకుండా బతికి సాధించుకోవాలని, క్షణికావేశానికి లోనుకావద్దని రోహిత్ రెడ్డి సూచించారు. ప్రవీణ్ కుటుంబానికి పార్టీతో పాటు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. చాలాకాలంగా ప్రవీణ్ తమ కుటుంబంలో ఒకరిగా ఉంటూ వచ్చాడని గుర్తుచేసుకున్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ అభినందనీయం
- స్వచ్ఛంద సంస్థలు ముందుకొచ్చి గ్రామ అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలి
- గ్రామ సర్పంచ్. రేణుకదేవి కిషన్ రావు



**తాండూరు ఫిబ్రవరి 1 (జనంసాక్షి):** నేటి సమాజం లో మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని దేవనుర్ గ్రామ సర్పంచ్. రేణుకదేవి కిషన్ రావు పేర్కొన్నారు. ఆదివారం యాలాల మండలం దేవనూరు గ్రామం లో రంగాపూర్ మాదారం తాండూర్ సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ రేణుకదేవి కిషన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్. రేణుకదేవి కిషన్ రావు మాట్లాడుతూ మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ అభినందనీయమన్నారు. అదేవిధంగా పలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సేవాసమితి ప్రతినిధులు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు ఇలాంటి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఎంతో దోహదపడతాయని తెలిపారు. శిక్షణ సమయంలో కుట్టు మిషన్ వినియోగం, దుస్తుల కటింగ్, స్టిచింగ్ వంటి అంశాలపై నిపుణులచే అవగాహన కల్పిస్తారు. కార్యక్రమం ప్రారంభంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆశయాలను గుర్తు చేస్తూ సేవ, ప్రేమ, త్యాగ భావనతో సమాజ సేవ చేయాలని పిలుపునిచ్చారు. శిక్షణ పూర్తయ్యాక మహిళలకు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు కిరణ్ రావు సత్య సాయి సేవ సమితి జిల్లా అధ్యక్షులు జగన్ సింగ్ ఠాగూర్ రంగాపూర్ వెంకటయ్య ఉప సర్పంచ్ బోడ్కా మాధవి మల్లేశం మాజీ ఎయంసి డైరెక్టర్ మంత్రి వెంకటయ్య, ఎఆర్.పిఎస్ మండల అధ్యక్షుడు మెట్లి సూర్య ప్రకాష్, నరసింహులు, మైలారం పకీరప్ప, కోటం పకీరప్ప, సత్యసాయి సేవా సమితి సభ్యులు గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

## లోవోల్టేజ్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### ఎమ్మెల్యే శంకర్ కు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**కేశంపేట, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) :** మండల పరిధిలోని తొమ్మిది రేకుల గ్రామంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతోనో వోల్టేజి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించింది. కాంగ్రెస్ పార్టీ మండల సమన్వయ కమిటీ సభ్యులు బీస కరుణాకర్ రెడ్డి గ్రామస్తులతో కలిసి 100kv ట్రాన్స్ఫార్మర్ ను ప్రారంభించారు. గ్రామంలో చాలా రోజులుగాలో వోల్టేజ్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనడాన్ని గుర్తించిన కరుణాకర్ రెడ్డి విషయాన్ని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే గ్రామంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయించారు. లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే శంకర్ కు, సహకరించిన మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పట్లూరి జగదీశ్వర్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడ వీరేష్ కు గ్రామ నాయకులు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్మెన్ లక్ష్మయ్య, మాజీ ఎంపిటిసి గుత్తి రంగయ్య , కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, గుత్తి చంద్రయ్య, కందెన సంతోష శివయ్య, నాగిళ్ళ ప్రేమ లత యాదయ్య, లాలమోని చంద్రయ్య, గుత్తి శేఖర్, నిరంజన్, సంజీవరెడ్డి, చెన్నయ్య , కందెన యాదయ్య పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు కొలుకుల జైహింద్



**కుత్బుల్లాపూర్ (జనంసాక్షి):** పౌర్ణమి ప్రత్యేక దినాన్ని పురస్కరించుకొని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మగ్దుమ్ నగర్ లోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో బి ఆర్ ఎస్ నాయకులు కొలుకుల జైహింద్ కుటుంబ సభ్యులతో ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి దర్శనానికి విచ్చేసిన భక్తుల కోసం తన సొంత ఖర్చులతో అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దైవభక్తిని కలిగి ఉండడం వలన ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సుజిత్ కుమార్, ఉపాధ్యక్షులు రాజు, కమిటీ సభ్యులు రాములు, భాస్కర్, దినేష్, విటల్, కిషన్, నగేష్, స్థానిక నాయకులు విట్టల్ గౌడ్, సాయిలు యాదవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ నగరాన్ని మౌలిక వసతులను అభివృద్ధి చేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో హెచ్ సిటి ప్రాజెక్టును తీసుకు వచ్చింది. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ.7,032 కోట్లను కేటాయిం చింది కాంగ్రెస్ ప్రభుత్వం. జిహెచ్ఎంసిలోని వివిధ జోన్లలో రూ.5,942 కోట్లతో ఏడు ప్యాకేజీల్లో 23 పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించారు. అని మందుముల రజితాపరమేశ్వర్ రెడ్డి

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

- 1983-84 బ్యాచ్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- ఆత్మీయ పలకరింపులతో భావోద్వేగానికి గురైన చిన్ననాటి మిత్రులు. రంగారెడ్డి..!!



**నవాబ్ పేట్ ఫిబ్రవరి (జనంసాక్షి):** మండలంలోని నవాబ్ పేట్ జెడ్పీహైస్కూల్‌లో 1983-84 సంవత్సరంలో పదోతరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం నవాబ్ పేట్ మండల కేంద్రంలోని లింగంపల్లి లక్ష్మారెడ్డి గార్డెన్ లో సందడి చేశారు. 43 ఏళ్ల సుదీర్ఘ విరామం తరువాత కలుసుకోవడంతో అలనాటి మధురానుభూతులను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమానికి అప్పట్లో తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ నాటి ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల కలయిక అభినందనీయమన్నారు. ఇలాంటి కలయికలు సంప్రదాయంగా మారాలని చెప్పారు. తమ వద్ద చదువుకున్న విద్యార్థులు నేడు వివిధ రంగాలలో స్థిరపడటం గర్వకారణంగా ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గురువులను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలాంటి గురువులతో సరదా సమయాన్ని గడపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శరత్ చంద్ర, మల్లయ్య, వీరన్న, ఎస్సై పుండ్లిక్, నవాబుపేట స్థానిక సర్పంచి నరసింహారెడ్డి , మై తబ్కాన్ గూడ సర్పంచ్. దుర్గయ్య, విద్యార్థులు మై తప్పని గూడా రంగారెడ్డి, ఎక్మామిడి మాజీ సర్పంచ్ దేవయ్య, ప్రభాకర్, పులుమామిడి భూచన్నపల్లి పర్మారెడ్డి, వివిధ గ్రామాల పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



**శంకర్ పల్లి, (జనంసాక్షి):** సిట్ విచారణ పేరుతో ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ టాపింగ్ పేరిట వేధింపులు చేయడం వ్యతిరేకిస్తూ అందుకు నిరసనగా ఆదివారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గండిచర్ల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో బీడీఎల్ఎక్స్ రోడ్ నుంచి శంకర్పల్లి ప్రధాన కూడలి వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేయడం జరిగింది.

## దేశ సేవలో జీవితాన్ని అంకితం చేసిన సైనికులు సమాజానికి ఆదర్శం

- దేశ రక్షణ వీరుడికి శ్రీనివాస్ రెడ్డి ఘన సత్కారం
- సైన్యంలో 25 ఏళ్ల సేవలు అందించిన ఉరడి శ్రీనివాస్‌కు బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ఘన స్వాగతం
- దేశ సేవలో జీవితాన్ని అంకితం చేసిన సైనికులు సమాజానికి ఆదర్శమ



**తాండూరు ఫిబ్రవరి 1(జనంసాక్షి):** దేశ రక్షణ వీరుడికి ఆర్బీఓఎల్ సీఈఓ, కాంగ్రెస్ సీనియర్ నేత బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సత్కారించారు. ఆదివారం యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్ గ్రామానికి చెందిన ఉరడి శ్రీనివాస్ భారత సైన్యంలో 25 సంవత్సరాల పాటు సేవలు అందించి ఇటీవల పదవీ విరమణ చేయడం గర్వకారణమని బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉరడి శ్రీనివాస్ ని ఆయన ఆత్మీయంగా స్వాగతించి శుభాకాంక్షలు తెలిపారు. సైన్యంలో సేవల సందర్భంగా ఎదురైన కష్టాలు, సవాళ్లు, దేశ భద్రత కోసం సైనికులు చేస్తున్న త్యాగాలపై ఇరువురు విస్తృతంగా చర్చించారు. దేశ సేవలో జీవితాన్ని అంకితం చేసిన సైనికులు సమాజానికి ఆదర్శమని, వారి సేవలను ఎల్లప్పుడూ గౌరవించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు.

## ముగింపు దశలో ఆరుట్ల యూత్ కాంగ్రెస్ క్రికెట్ టోర్నమెంట్



**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 1(జనంసాక్షి):** ఆరుట్ల గ్రామంలో శ్రీ వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా ఆరుట్ల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఆదివారం రోజున మూడో రౌం డ్ పూర్తవ్వగా మూడో రౌండ్ లో విజేతలుగా నిలిచిన జట్లకు ఆరుట్ల గ్రామ కాం గ్రెస్ పార్టీ అధ్యక్ష ఉపాధ్యక్షులు రావుల మహేష్‌లు మ్యాన్ అఫ్‌ది మ్యాచ్ అవా ర్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెంబర్లు ఎండి ఇమ్రాన్, అన ంగల్లజ గన్నాధం, నాయకులు ఎన్నిదులసురేష్, దాసరమోనిఅశోక్, పాల్గొన్నారు.

# కెసిఆర్‌కు సిట్ నోటీసులపై భగ్గుమన్న బీఆర్ఎస్

## సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన నేతలు



**తలకొండపల్లి ఫిబ్రవరి01(జనంసాక్షి):** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఫోన్ టాపింగ్ కేసులో సీట్ నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్ష్య సాధింపు చర్యేనని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం తలకొండపల్లి మండల కేంద్రం తో పాటు పలు గ్రామాలలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు,నాయకులతో కలిసి రాస్తారోకో,బైకు ర్యాలీ,నిరసనలలో ఉప్పల వెంకటేష్ పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అబద్ధపు హామీలు ఇచ్చి గద్దెనెక్కిన ప్రభుత్వం ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవాలనే తపనతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ,తెలంగాణ సాధించి పెట్టిన జాతిపిత మాజీ సీఎం కేసీఆర్ ను ఫోన్ టాపింగ్ కేసులో ఇరికించి అరెస్టు చేయాలనే దుర్బుద్ధితో ఉందని విమర్శించారు.మాజీ సీఎం కేసీఆర్ ను టచ్ చేస్తే రాష్ట్రం అగ్నిగుండమే అవుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ప్రభుత్వ వేధింపులకు భయపడేది లేదని,చట్టపరంగానే సీట్ విచారణను ఎదుర్కొంటామని, ప్రజలే కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఇది పూర్తిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న రాజకీయ కక్ష్య సాధింపులో భాగమేనని విమర్శించారు.ఈ నిరసన కార్యక్రమంలో తలకొండపల్లి సర్పంచ్ కటికల శేఖర్ యాదవ్,మాజీ సర్పంచ్ లలిత జోతయ్య,బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోపాల్ నాయక్,శ్రీశైలం గౌడ్,కొర్ర కృష్ణ,మల్లేష్, విఠల్,కుమార్,శ్రీశైలం యాదవ్,వారణాసి వెంకటేష్, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## అజయ్ ప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించిన బుయ్యాన్ని శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 1(జనంసాక్షి):** నియోజకవర్గంలో నిబషీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు అజయ్ ప్రసాద్ తండ్రి కిషన్ ప్రసాద్ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్బీఓఎల్ సీఈఓ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుయ్యాన్ని శ్రీనివాస్ రెడ్డి ఆదివారం బషీరాబాద్‌లోని అజయ్ ప్రసాద్ నివాసానికి చేరుకున్నారు. కిషన్ ప్రసాద్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం అజయ్ ప్రసాద్ మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులందరికీ ధైర్యాన్ని కల్పించారు. కిషన్ ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలియాబాద్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పప్పుల వేణుగోపాల్ రెడ్డి నియామకం



**శామీర్ పేట, జనవరి 1(జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని అలియాబాద్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ నూతన అధ్యక్షులు పప్పుల వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం అలియాబాద్ మున్సి పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శామీర్ పేట మండలం తుర్కపల్లికి చెందిన పప్పుల వేణు గోపాల్ రెడ్డిని రాహుల్ యాదవ్ నియమించగా మేడ్చల్ డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ పార్టీ ప్రముఖులతో కలిసి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు అధిష్టానానికి, డీసీసీ ప్రెసిడెంట్ వజ్రెష్ యాదవ్ కు, టీపీసీసీ అధికార ప్రతినిధి హరివర్ధన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి, రాష్ట్ర నాయకులు ప్రభాకర్ గౌడ్‌కు, మున్సిపల్ అధ్యక్షుడు రమేష్ కు సహ కరించిన ప్రతి ఒక్క నాయకునికి కార్యకర్తకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా మల్లికార్జున స్వామి కళ్యాణం



**శామీర్ పేట, (జనంసాక్షి):** జిహెచ్ఎంసి పరిధిలోని శామీర్ పేట డివి జన్ తూముకుంటలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో గొల్ల కేతమ్మ, బలిజ మేడలమ్మ సామెత మల్లి ఖార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. అనంతరం అగ్నిగుండాలు, అన్నదానం నిర్వహించారు. సాయంత్రం మహిళ భక్తులు భోనం ఎత్తుకుని డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తరలివెళ్లి స్వామి వారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పోతా రాజుల విన్యాసాలు, శివసత్తుల పునకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వామివారి కళ్యాణనికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారి కళ్యాణం వీక్షించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బి చంద్రశేఖర్ యాదవ్, ఎల్ఎస్ బాల రాజ్ గౌడ్, బి పరమేష్ యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు టి ఆర్ రవీందర్ గౌడ్, టీ నాగన్న యాదవ్, పి మహేష్ యాదవ్, మన్నే మల్లేష్ యాదవ్, పి నగేష్ యాద,వ్ బి సదానద్ యాదవ్, పి శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**మహేశ్వరం, ఫిబ్రవరి 1(జనంసాక్షి):** కందుకూరు మండలం నేదునూరు జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ 1980 -81 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఆదివారం ఓ రిసార్ట్ లో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా తిరుమలచారి, తూడి హనుమంత్ రెడ్డి,ఇమ్మడి బుచ్చయ్య హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో 60 మందికి పైగా విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు చదువుకునే రోజులల్లో జరిగిన జ్ఞాపకాలను,విద్యార్థి దశలోని అనుభూతులను స్మరించుకున్నారు.వివిధ రంగాలలో స్థిరపడిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.ఆత్మీయ సమ్మేళనాలు పూర్వ విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలపడుతాయన్నారు.ఈ కార్యక్రమంలో 1980- 81 బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణార్థం పార్వతి పరమేశ్వరుల కళ్యాణం

**తాండూరు ఫిబ్రవరి 1(జనంసాక్షి):** భక్తి శ్రద్ధలతో లోక కళ్యాణార్థం పార్వతి పరమేశ్వరుల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. ఆదివారం తాండూరు మండలం చేంగోల్ గ్రామంలో కొలువుదీరిన శివాలయంలో ఆలయ 24వ వార్షికోత్సవం సందర్భంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఆద్యాత్మిక కార్యక్రమానికి నియోజకవర్గంలోని శివమాల ధరించిన స్వాములు, గ్రామానికి చెందిన యువకులు సీనియర్ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొని శివపార్వతుల కళ్యాణం కనులారా వీక్షించారు. కళ్యాణం అనంతరం భజనలు సంకీర్తనలు భక్తి పాటలతో చెంగోల్ గ్రామం ఆధ్యాత్మిక వాతావరణం నేలుకొంది. గ్రామానికి చెందిన మహిళలు భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యే క పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులను దృష్ఠిలో పెట్టుకొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకు లు వేదమంత్రాలు పటిస్తూ తీర్థప్రసాదాలు అందజేశారు. పార్వతి పరమేశ్వర కళ్యాణం నిర్వహించిన వీక్షించిన ప్రతి ఒక్కరికి స్వామి వారి ఆశీస్సులు నిండుగా ఉండాలని ఆశీర్వదించారు.ఈ ఆద్యాత్మిక కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు, , ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు పాల్గొన్నారు.



## అమ్మసాని రాజిరెడ్డి కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటు

### సీసీ కెమెరాలను ప్రారంభించిన మేడిపల్లి డీఐ ఎలక్షన్ రెడ్డి,కొత్త కిషోర్ గౌడ్‌లు



**బోడుప్పల్ (జనంసాక్షి):**ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, నిందితుల ను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని మేడిపల్లి డీఐ ఎలక్షన్ రెడ్డి ,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ లు అన్నారు. జీహెచ్ఎంసీ బోడుప్పల్ సర్కిల్ పరిధి అమ్మసాని రాజిరెడ్డి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇరవై సీసీ కెమెరాలను మేడిపల్లి డీఐ ఎలక్షన్ రెడ్డి ,ఎస్సై నర్సింగ్ రావు ,మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ ప్రదాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్ లు ముఖ్య అథిదులుగా హాజరై ప్రారంబించారు.. నేరాలను నియంత్రించేందుకు, అసాంఘికకార్యకలాపాలు జరగకుండా ప్రశాంతమైన వాతవరణం కల్పించడంలో సీసీ కెమెరాలు ఉపయోగపడుతా యని తెలిపారు.ప్రతి కాలనీ లలో సీసీ కెమెరా లను ఏర్పాటు చేయాలని సూచించారు.సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన అమ్మసాని రాజిరెడ్డి కాలనీ వాసులను డీఐ ఎలక్షన్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షుడు రాజిరెడ్డి ,ప్రదాన కార్యదర్శి సంపత్ ,కాలనీ వాసులు మల్లేష్ ,శ్రీనివాస్ లతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ ఆశీర్వదించి ఆదరించండి

### వార్డు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తా

### 23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవీందర్





**తాండూరు ఫిబ్రవరి 1(జనంసాక్షి) :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ 23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవీందర్ తన వార్డులో విస్తృతంగా పర్యటించి ప్రచారం నిర్వహించారు. వార్డు ప్రజలను చిరునవ్వుతో పలకరిం చారు.ఈ సందర్భంగా 23వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పరిమళ రవీందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలోనే తన వార్డు అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. మరోసారి అవకాశం ఇస్తే వార్డును అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. ప్రతి ఒక్కరిని కలుస్తూ చిరునవ్వుతో పలకరిస్తూ ఆకర్షిస్తున్నారు. గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. వార్డు ప్రజలు తనను ఆదరించి ఆశీర్వదిస్తే అభివృద్ధికి బాటలు వేస్తానని హామీ ఇచ్చారు.

# నేత్ర పర్వంగా ఎల్లకొండ శ్రీ పార్వతీపరమేశ్వరుల గిరిప్రదక్షిణ

## గిరి ప్రదక్షిణలో పాల్గొన్న దేవాలయ చైర్మన్ పెట్లోళ్ల భరత్ రెడ్డి,గ్రామస్తులు.భక్తులు



**నవాబ్ పేట్ పిబ్రవరి 01 (జనంసాక్షి):** మాఘ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకొని ఆదివారం నవాబ్ పేట్ మండలం ఎల్లకొండ గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ పార్వతీపరమేశ్వరుల వారి క్షేత్రం చుట్టూ ఆలయ చైర్మన్ పట్లోళ్ల భరత్ రెడ్డి,ఆలయ అర్చకుల,గ్రామస్తుల,భక్తుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గిరిప్రదక్షిణ నిర్వహించారు.ముందుగా ఈ రాథోత్సవం ప్రదేశం నుండి ప్రారంభమై కొండ చుట్టూ కాలినడకన భక్తులు ప్రదక్షిణలు చేశారు.అనంతరం కొండపైకి చేరుకుని ఆలయంలోని పార్వతీపరమేశ్వర స్వామి వార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు.ఈ సందర్బంగా ఆలయ చైర్మన్ పట్లోళ్ల భరత్ రెడ్డి,గ్రామస్తులు మాట్లాడారు.గిరి ప్రదక్షిణ చేయడం వల్ల పాపాలు తొలగిపోయి,ఆధ్యాత్మిక,శారీరక,మానసిక ప్రయోజనాలతో పాటు కోరికలు నెరవేరుతాయని,మోక్షాన్ని పొందుతారని చెప్పారు.శివ స్వరూపమైన కొండచుట్టు కాలినడకన తిరగడాన్ని గిరిప్రదక్షిణ లేదా గిరివలం అంటారు.ముఖ్యంగా పౌర్ణమి రోజుల్లోగిరి ప్రదక్షిణ చేస్తే శివానుగ్రహం కలుగుతుందని అనేక పురాణాల్లో తెలియపరిచారన్నారు.గిరి ప్రదక్షిణ మహత్యం కొండను సాక్షాత్తు శివలింగంగా భావిస్తారని కాబ్బటి ఈ ప్రదక్షిణ చేయడం అంటే శివుని చుట్టూ ప్రదక్షిణ చేయడమేన్నని,నిష్కల్మషమైన మనసుతో చేసే గిరిప్రదక్షిణ సకల పాపాలను,కర్మలను భస్మం చేస్తుందని చెప్పారు.గిరి ప్రదక్షిణ సమయంలో కొండ ఆధ్యాత్మిక శక్తితో నిండి ఉంటుందని సాక్షాత్ రమణ మహర్షులవారే ఈ విషయాన్ని తెలియపరిచారని వివరించారు.గిరి ప్రదక్షిణ సవ్య దిశలో ప్రారంభించి అష్ట లింగ దర్శనం చేయడం ద్వారా ఇంద్ర,అగ్ని,యమ ,నిరుతి,వరుణ, వాయు ,కుబేర,ఈశాన్య లింగాలు దర్శనమిస్తాయని చెప్పారు.సాక్షాత్ పరమశివుడే స్వయంగా ఎల్లకొండ కొండపై వెలసినందున గ్రామానికి –వెండికొండ –గా నామకరణం వచ్చిందన్న విషయం ఎల్లకొండ స్థల పురాణమందు కలదని అన్నారు.వెండి అంటే రజితం అని అర్థం పరమశివునికి రజితాచలవాసి అనే పేరు కూడా ఉందని,కైలాసాన్ని రజిత పర్వతం అని కూడా అంటారు.ఇంత ఘన చరిత్ర కలిగినటువంటి ఎల్లకొండ గిరి చుట్టూ (కొండ )గిరి ప్రదక్షిణ చేయడం అందరి పూర్వజన్మ సుకృతంగా భావించి, గ్రామ పెద్దలు భగవద్భక్తులు అందరూ గిరి ప్రదక్షిణ చేయాలని నిర్ణయించి గిరి ప్రదక్షిణ విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,భజన మండలి సభ్యులు ,భక్తులు,అర్చకులు,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రముగ్ధులను చేసిన 'రామాయణ కల్పవృక్షం'

## చాగంటి ప్రవచనంతో ఆధ్యాత్మిక శోభ



**హైదరాబాద్, ఫిబ్రవరి 1(జనంసాక్షి):** 'రామాయణ కల్పవృక్షం' రెండో రోజు ఆధ్యాత్మిక వేదాంతం, ఆధునిక సాంకేతికత, జానపద కళల సమ్మేళనంగా సాగాయి. తెల్లవారుజామున బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలతో ప్రారంభమైన ఈ వేడుకలు రాత్రి రాజస్థానీ మంగనియార్ కళాకారుల జానపద స్వరాల వరకు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. భారతీయ నాగరికత పునరుద్ధరణపై చర్చలు, డెబ్బై ఏళ్ల చరిత్ర కలిగిన అరుదైన నృత్య రూపకాలు ఈ రోజు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చాగంటి కోటేశ్వరరావు 'సీతారామ కల్యాణం'పై అద్భుతమైన ప్రవచనాన్ని అందించారు. శాస్త్రాలు, వేదాంతం, జీవన సత్యాలను జోడిస్తూ సాగిన ఈ ప్రసంగం ప్రేక్షకులను ఆధ్యాత్మిక లోకంలోకి తీసుకెళ్లింది. నవ భారత నిర్మాణంపై చర్చలో బృహత్ వ్యవస్థాపకులు, సీఈఓ రాఘవ కృష్ణ, ఫెస్టివల్ క్యూరేటర్ డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ మధ్య 'భారతీయ నాగరికత పునరుద్ధరణ – ఆత్మవిశ్వాసంతో కూడిన భారతదేశం' అనే అంశంపై చర్చ జరిగింది. భారతీయ కథనాలను కళల ద్వారా ఎలా బలోపేతం చేయవచ్చో ఈ సంభాషణలో వివరించారు. డాక్టర్ మోహన్ రాఘవన్ 'టెక్నోరామ – రామ రస' అనే వినూత్న అంశాన్ని ప్రదర్శించారు. మారుతున్న సాంకేతిక ప్రపంచంలో రామాయణ అనుభూతిని ఎలా పొందవచ్చో వివరించారు. ప్రాచీన 'రస' సిద్ధాంతాన్ని ఆధునిక సాంకేతికతతో ముడిపెడుతూ ఈ సెషన్ అందరినీ ఆకట్టుకుంది.

# శామీర్ పేటలో బిఆర్ఎస్ నాయకుల నిరసన

**శామీర్ పేట్, జనవరి 1(జనంసాక్షి):** బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ వేధింపులకు పాల్పడుతోందని ఆరోపిస్తూ శామీర్‌పేట్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా నిరసనలు చేపట్టారు.జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించి, అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కేసీఆర్‌పై రాజకీయ వేధింపులకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నేతలు మండిపడ్డారు. కేసీఆర్‌ను ముట్టుకుంటే సహించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వెంకటేష్, శామీర్‌పేట్ మండల మాజీ జెడ్పీటీసీ అనిత, మాజీ ఎంపీపీ ఎల్లుబాయి బాబు, శామీర్ పేట్ సొసైటీ మాజీ వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పవన్, వెంకట్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**శామీర్ పేట్ మీదుగా కేసీఆర్ కాన్వాయ్:**

సిట్ విచారణకు ఫామ్ హౌస్ నుండి మాజీ సీఎం కేసీఆర్ బయలుదేరారు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట్ మండల కార్యాలయం రాజీవ్ రహదారి పై కేసీఆర్ కాన్వాయ్ కు, కేసీఆర్ కు పూలతో బిఆర్ఎస్ శ్రేణులు అభివాదం చేశారు. కేసీఆర్ కాన్వాయ్ పై పూలు చల్లుతూ జై కేసీఆర్, జై జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. టిఆర్ఎస్ నాయకుల ను చూసిన కెసిఆర్ కాసేపు కాన్వాయ్ ను ఆపి అభివాదం చేశారు.



# పటేల్ ప్రవీణ్ భౌతికకాయానికి నివాళులు

## కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**తాండూరు ఫిబ్రవరి 1(జనంసాక్షి):** పట్టణ వీరశైవ సమాజం సభ్యులు ,యువ నేత పటేల్ ప్రవీణ్ మృతదేహానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నివాళులు అర్పించారు.రెండు రోజుల క్రితం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చేరిన పటేల్ ప్రవీణ్ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆదివారం ఈ విషయంమై ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆసుపత్రికి చేరుకున్నారు. పటేల్ ప్రవీణ్ మృతదేహానికి నివాళులు అర్పించారు. చిన్నతనంలోనే ప్రవీణ్ అనంతలోకాలకు వెళ్లడం పట్ల విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ కల్పించారు. ఎమ్మెల్యే వెంటకాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# దత్తాత్రేయ స్వామి కరుణా కటాక్షాల తో సర్వం సుభిక్షంగా ఉండాలి

## అన్ని దానాల కన్నా అన్నసమర్పణగొప్పది

## మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్



**తాండూరు ఫిబ్రవరి 1(జనంసాక్షి):** దత్తాత్రేయ కరుణా కటాక్షాలతో సర్వంసుభిక్షంగా ఉండాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ పేర్కొన్నారు.ఆదివారం పౌర్ణమి సందర్భంగా ఘాన్ గాపూర్ లోని త్రివేణి సంగమంలో (ఎల్ ,ఎఫ్ ,ఎల్ హెచ్ ,ఎం కోకట్ ప్రధానోపాధ్యాయురాలు వర్త్యకిషమ్మ విఠల్ నాయక్)దంపతులు నది స్నానం ఆచరించి శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు వేదమంత్రో చ్ఛారణల తో ఆశీర్వదించి మరేన్నో ఉత్తమ పదవులు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదా లను అందజేస్తూ ఘనంగా సన్మానించారు. పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు వర్త్య విఠల్ నాయక్ దంపతులు కలిసి అన్నసమర్పణ నిర్వహించారు .ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వర్త్య విఠల్ నాయక్ మాట్లాడుతూ పౌర్ణమిరోజు చేసిన పూజలు, దానధర్మాలు, పురాణ శ్రవణంతో జన్మజన్మల పాపాలు తొలగిపోతాయన్నారు. అన్నసమర్పణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఆలయ ప్రధానార్చకులు వేదమంత్రో చ్ఛారణల తో ఆశీర్వదించి మరేన్నో ఉత్తమ పదవులు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్థ ప్రసాదా లను అందజేస్తూ ఘనంగా సన్మానించారు. పౌర్ణమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో భక్తులకు వర్త్య విఠల్ నాయక్ దంపతులు కలిసి అన్నసమర్పణ నిర్వహించారు . అన్ని దానాలకన్నా అన్నసమర్పణ గొప్పదన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమన్నారు.ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చు కోవాలని సూచించారు. ప్రతి నెల పౌర్ణమి రోజు శ్రీ దత్తాత్రేయ స్వామిని దర్శించుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ పూజారులు రాజు , భక్తులు, తదితరులు ఉన్నారు.

# బోడుప్పల్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో

## రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**బోడుప్పల్ (జనంసాక్షి):** కెసిఆర్ ని సీట్ విచారణ పేరుతో రాజకీయ వేదింపులకు గురి చేస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ బోడుప్పల్ సర్కిల్‌లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 11,12 డివిజన్‌ల బిఆర్ఎస్ పార్టీ నాయకుల తో కలిసి అంబేద్కర్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఊరేగిం పుగా తీసుకెళ్లి దహనం చేయడం జరిగింది.అనంతరం రాస్తారోకో చేసిన మాజీ వైస్ ఎంపీపీ కొత్త చక్రపాణి గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడే రోజులు వస్తాయని రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అని రాస్తారోకో కొనసాగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ కొత్త రవి గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ, బిఆర్ఎస్ నాయకులు బండారం శ్రీధర్ గౌడ్, వై శ్రీహరి గౌడ్, హలీం, గౌరే బాయ్, కుమార్, కృష్ణ గౌడ్ మరియు బీఆర్ఎస్ నాయకులు పాల్గొని పాల్గొన్నారు.

# అనారోగ్యంతో నిరుపేద దుబ్బుల కళాకారుడు మృతి



చేర్యాల (జనంసాక్షి) ఫిబ్రవరి 01 : చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన కళ్యాణం దుబ్బుల కనకయ్య (48) అనారోగ్యంతో బాధపడుతూ సిద్దిపేటలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. ఆ కుటుంబం రెక్కాడితే కానీ డొక్కాడని కడుపేదరికంతో దుర్భర జీవనం కొనసాగిస్తూ దుబ్బుల కులవృత్తితో పాటు కూలి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. కుటుంబ పెద్దదిక్కు అయిన కనకయ్య గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతూ రోగాల బారిన పడడంతో ఆ కుటుంబం రోడ్డున పడే పరిస్థితి ఏర్పడింది. భార్య మంగవ్వ భర్త కనకయ్యను బ్రతికించడం కోసం కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించడంతోపాటు భర్తను అనేక ఆసుపత్రుల చుట్టూ త్రిప్పి అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదురైనప్పటికీ భర్తను రక్షించడం కోసం తీవ్ర ప్రయత్నం చేశారు. ఎంత ప్రయత్నం చేసినా మృత్యువు వెంటాడింది. కుటుంబ పెద్ద దిక్కున కోల్పోవడంతో ఆ కుటుంబం బోరున విలపిస్తూ కన్నీరు మున్నీరయ్యారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆకుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## వెల్‌చాల్ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం కమిటీ అధ్యక్షునిగా కే దామోదర్ ఎన్నిక



మోమిన్‌పేట, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) : వెల్‌చాల్ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్‌గా గ్రామానికి చెందిన కే దామోదర్ నియమించినట్లు గ్రామ సర్పంచ్ కావలి శ్రీనివాస్ తెలిపారు ఆదివారం లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ప్రాంగణంలో గ్రామసభ నిర్వహించి కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా తీర్మానికి ఆమోదించడం అయ్యిందని ఆయన తెలిపారు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ గ్రామానికి చెందిన కే దామోదర్ వైస్ చైర్మన్ ముస్నూరు కిరణ్ కుమార్ ప్రధాన కార్యదర్శిగా అమరా ది లచ్చయ్య కోశాధికారిగా కుమ్మరి సాయి తలారి నరహరి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామసభ ద్వారా గ్రామస్తుల అభిప్రాయం మేరకు నియమించినట్లు గ్రామ సర్పంచ్ కావలి శ్రీనివాస్ తెలిపారు. ఈ కమిటీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల ఉన్నందున కమిటీని నియమించినట్లు ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మొహమ్మద్ ఇబ్రహీం గ్రామ పెద్దలు మధుసూదన్ రెడ్డి సంజీవరెడ్డి ఉప్పరి రమేష్ ఉప సర్పంచ్ రమేష్ మాజీ కమిటీ అధ్యక్షులు ప్రతాపరెడ్డి సమ్మయ్య గొల్ల పాండు యాదవ్ రఘువీర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఖమ్మం వైద్య రంగంలో కూరపాటి ఒక బ్రాండ్

### ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

### కూరపాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన మంత్రి తుమ్మల



ఖమ్మం (జనంసాక్షి) : ఖమ్మం వైద్య రంగంలో కూరపాటి అనేది ఒక పేరు కాదని, ఆ పేరుకు ఒక బ్రాండ్ సృష్టించిన ఘనత డాక్టర్ ప్రదీప్ కుమార్ కు దక్కుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మంలో నూతనంగా ఏర్పాటు చేసిన కూరపాటి మల్టీ స్పెషాలిటీ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్‌ను ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూరపాటి ప్రదీప్ కుమార్ వైద్య రంగంలో అందిస్తున్న సేవలు అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటు ధరలో అందిస్తున్న ఘనత కూరపాటికే దక్కుతుందన్నారు. కూరపాటి చిల్డ్రన్ హాస్పిటల్ పేరుతో జిల్లా ప్రజలందరికీ సుపరిచితమైన ప్రదీప్, వైద్యరంగమే కాకుండా, క్రీడలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండటం అభినందనీయమన్నారు. తలసీమియా పిల్లలకు ఉచిత వైద్యంతోపాటు, రక్తం అందించడం ద్వారా వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. ప్రదీప్ కుమార్ తండ్రి కూరపాటి వెంకటేశ్వర్లు తనకు ఎంతో కాలం నుండి సుపరిచితులని, రాజకీయాల్లోనూ, వ్యాపార రంగంలోనూ రాణిస్తూ తనదైన ముద్ర వేశారని అన్నారు. అలాంటి కుటుంబం నుండి వచ్చిన డాక్టర్ ప్రదీప్ కుమార్ ఖమ్మం జిల్లాలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకోవడం అభినందనీయమని కొనియాడారు. ఈ హాస్పిటల్ ద్వారా జిల్లా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో ఖమ్మం కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, మిక్కిలి నేని నరేందర్, కాంగ్రెస్ నాయకులు ముక్తార్, ఖమ్మం కాంగ్రెస్ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి, చింతనిప్పు కృష్ణచైతన్య, ప్రముఖ వైద్యులు, డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.







# విద్యారంగానికి డాక్టర్ లక్ష్మారెడ్డి సేవలు అజరామరం

### ఉద్యోగ విరమణ సందర్భంగా డా.రేపాక లక్ష్మారెడ్డికి ఘన వీడ్కోలు

ఉప్పల్, ఫిబ్రవరి 1 (జనంసాక్షి) : ఉస్మానియా విశ్వవిద్యాలయం సోషల్ సైన్సెస్ విభాగంలో సీనియర్ అకడమిషియన్‌గా సేవలం దించిన డాక్టర్ రేపాక లక్ష్మారెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉస్మానియా విశ్వవిద్యాలయ ఫ్యాకల్టీ క్లబ్‌లో ఆదివారం జరిగింది. గ్రేటర్ హైదరాబాద్ నగర ఉప మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, డాక్టర్ లక్ష్మారెడ్డిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఆమెతో పాటు తెలంగాణ






ట్రేడ్ యూనియన్స్ సెంటర్ (టీటీయూసీ) రాష్ట్ర అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి కూడా పాల్గొని డాక్టర్ లక్ష్మారెడ్డి అకడమిక్ సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఉప మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ.. డాక్టర్ లక్ష్మారెడ్డి తమ సుదీర్ఘ సేవాకాలంలో అనేకమంది విద్యార్థులకు మార్గదర్శిగా నిలిచి, సామాజిక శాస్త్రాల రంగంలో విశేష కృషి చేశారని ప్రశంసించారు. ఆయన విద్యా రంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధ్యాపకులు, పరిశోధకులు, సిబ్బంది, శిష్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## నిరాశ్రయులు, సంచారజాతులకు దుస్తులు, ఔషధాలు



హైదరాబాద్ (జనంసాక్షి) : రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న నిరాశ్రయులు, సంచారజాతుల కుటుంబాలకు స్టై ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. వివిధ రుగ్మతులతో బాధపడుతున్న వారికి అవసరమైన ఔషధాలను అందించి, ప్రమాదాలకు గురైన వారికి ప్రథమ చికిత్స చేసారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని పాల్గొన్నారు.